THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 254 | హైదరాబాదు మంగళవారం 28 సెప్టెంబర్ 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

రోజుకు సమాజుల సంఖ్యకన్న పాకిస్తాన్ యుద్ధవిరమణ ఉల్లంఘనల సంఖ్య హెచ్చు!

కలకత్తా, సెప్టెంబర్ 27

1949 జనవరినుండి 1965 ఆగస్టు 5వ తేదీ వరకు కాశ్మీరు రంగంలో పాకిస్తాన్ యుద్ధవిరమణ ఒప్పందాన్ని 6058 సార్లు ఉల్లంఘించింది. అంటే దాదాపు రోజుకొక సారైనా ఈ ఉల్లంఘన జరుపబడినట్లయింది. కాని సెప్టెంబరు 28 తర్వాత అనేకరంగాలలో అనేక పర్యాయాలు యుద్ధవిరమణ ఉల్లంఘనలు జరిపి పాకిస్తాన్ తన పాత రికార్డును అధిగమించింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఈరాత్రి కలకత్తా ఆకాశవాణి కేంద్రమునుండి ప్రసంగిస్తూ ఈ అంశాలు ఉటంకించారు.

కావలెను

తోట మాలీల ఉద్యోగమునకు ది అల్యూమినియం ఇండస్ట్రీస్ లిమిటెడ్, రామచంద్రపురం, హైద్రాబాద్-32 చే దరఖాస్తులు కోరబడుచున్నవి. తోటనువేసి, పెంచుటలో సంపూర్ణజ్ఞానము గల అనుభవజ్ఞులు మాత్రమే దరఖాస్తులను పంపవలెను. దరఖాస్తులను పై అడ్రసునకు 5 అక్టోబరు 1965 తేదీలోగా పంపవలయును.

యుద్ధ విరమణను పాటించాలన భద్రతా సంఘం విజ్ఞప్తి

కాల్పుల విరమణ వలన వైషమ్యాలు అంతరించలేదు

రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 27

పురానాహవేలీలో నాన్ సాంస్కృతిక సంఘము వారు కార్నొరేషన్ సభ్యుడు శ్రీ యం. ఎ. షుకూర్ అధ్యక్షతన ఒక బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో ఇద్దరు మంత్రులతో సహా అనేకులు మన జవాన్ల ధైర్య సాహసాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

కార్మిక సమాచార శాఖా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి కాల్పుల విరమణతో భారత-పాకిస్తాన్ వైషమ్యాలు అంతరించి పోలేదని, భారత దేశ విభజన, పాకిస్తాన్ అవతరణ, కాశ్మీరు న్యాయరీత్యా భారత-దేశములో విలీనత, తద్వారా భారత పాకిస్తాన్‌లకు ఏర్పడిన వైషమ్యము మొదలగు విషయములను నిరాకరించారు.

భారత ప్రజాసామ్య మత సామరస్య ప్రభుత్వ తత్వమునకు పాకిస్తాన్ నియంతృత్వ తత్వమునకు ఏమాత్రము పొందిక కుదరదని, భారత యువకులందరూ పౌరరక్షణ, దేశరక్షణ విషయములో అప్రమత్తులయి మెలగవలెనని ఉద్బోధిస్తూ నిరోధితముగా పోల్లాడిన హవల్‌దార్ అబ్దుల్ హమీద్ లాంటి జవాన్‌లకు తోహర్లర్పించారు.

హోంశాఖా మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ షరీఫ్ కాశ్మీర్ భారత దేశములోని భూభాగమని దానిలో వైలిపైటు అవసరములేదని వ్యక్త పరిచారు. ప్రజలందరూ ఐకమత్యం మత సామరస్యము చూపాలని వారిని ఉద్బోధించారు.

ఇంకా ఇతర ప్రముఖులు కూడా ఈ సమావేశములో ప్రసంగించారు సంఘ కార్యదర్శి శ్రీ. మహమ్మద్ యూసఫ్ వందన సమర్పణచేశారు.

భద్రతా సంఘం కన్నముందే పాకిస్తాన్‌ను బ్రిటన్ నిరసించిందట

కామన్వెల్తుమంత్రి బాటంలీ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

పాకిస్తాన్‌ను, పాకిస్తాన్ దొంగచాటుగా పాయుధుల్ని కాశ్మీర్‌లోకి పంపించడాన్ని భద్రతాసంఘతీర్మానం కన్నముందే బ్రిటన్ నిరసించింది. అని రికార్డులో కూడా ఉన్నది-అని బ్రిటిష్ కామన్వెల్తువ్యవహారాలమంత్రి ఆర్థర్ బాటంలీ ఇటీవల భారత పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్. సి. మాథుర్‌తో మాట్లాడుతూ వివరించాడట.

ఓట్టావాలో జరిగిన ఇంటర్ పార్లమెంటరీ సమ్మేళనానికి భారత ప్రతినిధి వర్గనాయకుడుగా హాజరైనప్పుడు శ్రీ మాథుర్ లండన్‌లో బాటంలీను కలిసినప్పుడు కాశ్మీర్‌లోకి పాక్ దుండగులు ప్రవేశించినప్పుడు మూగనోముపట్టి భారత సేనలు పాకిస్తాన్‌లోకి ప్రవేశించినప్పుడు భారత దేశం దురాక్రమణకు పూనుకొన్నట్లు బ్రిటిష్ ప్రధాని ప్రకటించడాన్ని విమర్శించారు. అందుకు జవాబుగా వివరిస్తూ బాటంలీ సెప్టెంబరు 8న పార్లమెంట్ చేసిన ప్రకటన యుద్ధం విస్తరిస్తున్నదే అన్న ఆందోళనతో చేసినదిమాత్రమే అన్నాడట.

భద్రతా సంఘంలో ఇండియా-పాకిస్తాన్‌లు యుద్ధవిరమణ కాంక్షించి సంప్రదింపులకు పూనుకోవాల్సిందిగా కోరుతూ యు. ఎస్. ఆర్. ఒకటి, అర్జెంటీనా ఒకటి ప్రవేశపెట్టదలిచిన తీర్మానాన్ని ముందు సమాలోచనలలో భారత ప్రతినిధివర్గం వైముఖ్యం వెల్లడించినందువల్ల ఉపసంహరింపబడినట్లు కూడా శ్రీ మాథుర్ నేడు వెల్లడించారు.

పాకిస్తానును గట్టిపరిచి అయూబ్ అనుయాయులకు మద్దతునిచ్చే ప్రయత్నాలకు పూనుకోగల స్వార్థశక్తుల నుండి పబ్లికుబడిగలరాజ్యాల ఒత్తిడుల నుండి భారతదేశం అప్రమత్తంగా ఉండాలని కూడా శ్రీ మాథుర్ నేడు హెచ్చరించారు.

సమితిలో టిబెట్ సమస్య పరిశీలన

మానవహక్కుల పునరుద్ధరణకై ఇండియా వాదించగలదని శ్రీ శాస్త్రి

న్యూఢిల్లీ, సెప్టెం 27

చైనా టిబెట్‌లో మానవ హక్కులను అణచివేసిందనే అంశం ముమ్మాటికి వాస్తవమనీ, ఐక్యరాజ్యసమితిలో ఆ అంశం ప్రస్తావనకువస్తే భారతదేశం తత్వకలవరచగలదనీ నేడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి చెప్పారు.

చైనాకు సమితిలో సభ్యత్వం లభించాలనే అంశంపట్ల భారతదేశ వైఖరిని వివరిస్తూ ఈసభ్యత్వసమస్య ఈసారి సమితి సమావేశంలో చర్చకు రాకపోవచ్చునని, వచ్చే సంవత్సరం జరుగుతుందని, అప్పుడు సమస్యను మళ్ళీ పరిశీలించవచ్చని శ్రీ శాస్త్రి అన్నారు. ప్రపంచశాంతిసంరక్షణకు చైనాను క్రమశిక్షణలో పెట్టడం చాలా అవసరం. ప్రపంచం శాంతిని కోరుతున్నది. శాంతిలేనా జీవనంలేదు. మిగతా అంశాలన్నింటిని ఆలోచించే ప్రస్తుతానికి భారత ప్రభుత్వ పూర్వనిర్ణయం మాత్రం మారడంలేదు. సమితిలో చైనాకు సభ్యత్వం ఇవ్వాలనేఅంశాన్ని కాదు, ఐరోపక్షామని శ్రీ శాస్త్రి స్పష్టీకరించారు.

సభ్యులు కార్యవర్గ సమావేశంలో సమితిలో చైనా ప్రవేశంపట్ల, టిబెట్ సమస్యపట్ల భారతదేశం వైఖరిగురించి ప్రశ్నించారు.

టిబెట్‌లో చైనా సార్వభౌమత్వాన్ని ఆమోదిస్తూ భారత దేశం 1954లో చైనాతో చేసుకున్న ఒప్పందానికి ప్రస్తుతం కాలదోషం పట్టింది. చైనా-భారతదేశాలుతిరిగి ఆ ఒప్పందాలాన్ని పొడిగిస్తూ ఇంతవరకు ఏలాంటి నిర్ణయానికి రాలేదు. ఇంతలోగా అసలు ఒప్పందంలోని ముఖ్యాంశాలను చైనా ఉల్లంఘించింది. టిబెటులో కార్యీభూత చైనా మానవ విధ్వంసకాండ సాగించి టిబెటు ప్రజల జనసంఖ్యను తగ్గించాలని కిరాతక చర్యలను కొనసాగించింది. ఆ చర్యల వల్ల ఒప్పందంలోని నైతిక అంశాలను చైనా అమర్యాదపరిచి అతిక్రమించిందని పలువురు సభ్యులు నేడు సమావేశంలో అభిప్రాయాల్ని వెలిబుచ్చారు. భారత-చైనాల మధ్య జరిగిన స్పష్టమైన ఒప్పందాన్ని పాటించకుండా టిబెటు ప్రజలకు స్వయంపాలనాధికారాన్ని ఇవ్వకుండా చైనా ఒప్పందస్ఫూర్తిని ఉల్లంఘించింది. అందువల్ల టిబెటు పై చైనా పార్శ్వభౌమత్వాన్ని భారతదేశం ఇంకేమాత్రం గౌరవించాల్సిన అవసరంలేదని సభ్యులు వాదించారు.

టిబెటు సమస్యను సమితికి నివేదించడానికి దలైలామాకు అవకాశము కల్పించాలని ఒకరు సూచించారు.

కార్యవర్గం దేశంలోని ఆహార పరిస్థితిగురించికూడా చర్చించింది. త్వరగా ఫలితాలనిచ్చే పథకాల పట్ల అత్యధిక శ్రద్ధవహించాలని సభ్యులు కోరారు. సమాజాభివృద్ధి పథకాలను పునర్వ్యవస్థీకరించి ఆహారోత్పత్తి పనులను రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సభ్యులు సలహా ఇచ్చారు.

చైనీయుల కవ్వింపు చర్యలు

ముగ్గురు భారత సైనికుల లేవనెత్తుకపోయిన సంఘటన

న్యూఢిల్లీ, సెప్టెం 27

సిక్కిం టిబెట్ సరిహద్దులో చైనీయులు మన భూభాగము నుండి ఉపసంహరించుకొన్నప్పటికీ కనుముల కటువైపు పురవారిని సైన్యసమూహమును చాలవరకు తగ్గించుకొన్నప్పటికీ అధికారరీత్యా అందిన వార్తలనుబట్టి వారు అచ్చటనే ఎల్లప్పుడూ సమీకరించిఉండి మనకు ఇబ్బందులను కలిగిస్తూనే ఉన్నారని తెలుస్తున్నది.

ఈనెల 26వ తేదీన డాంగ్‌చ్యూలా ప్రదేశంలో మన సరిహద్దుకు 40 గజాలు లోపుగా ఒక యన్.సి.ఓ మరి ఇద్దరు మన వారు కాపలా కాయుచుండగా అకస్మాత్తుగా 40 మంది చైనీయులు వారిమీదపడ వారినెత్తుకపోయారు.

ఈ ముగ్గురి విషయమేమైనదని విచారించు నిమిత్తము మరికొందరు సంపబడినారు. వారు ఆ ముగ్గురు భారతీయుల నెత్తుకపోయిన చైనీయులను సమీపించి వారికి 50గజాల దూరములో ఉండగా ఆ చైనీయులు వీరిని వెనుకకు మరలండి లేదనెడల కాల్చివేయుదుమని తెదిరించారట. భారతీయసైనికులు అంతకుపూర్వము అచ్చటఉండిన ముగ్గురు భారతీయులే మైనారని వారినడుగగా వారి సంగతి తమకు తెలీదని చేజేలతో సైగచేశారట. ఆ ముగ్గురు భారతీయ సైనికులూడ ఇంతవరకు తెలీలేదు లభ్యపడేవరకు ఇంతకుపూర్వం ముగ్గురు భారతీయ పోలీసులనెత్తుకపోయి చంపివేశారు. వీరికి అట్టి దుర్గతియే పట్టవచ్చునేమో?

నిన్న బ్రిటన్ పక్షపాత వైఖరిని నిరసిస్తూ ప్రధాని శ్రీ శాస్త్రి కావించిన ప్రసంగాన్ని బ్రిటిష్ పత్రికలు నేడు చాలావరకు ప్రచురించాయి.

ఈ ప్రసంగము పై ప్రశ్నించగా కామన్వెల్తు వ్యవహారాల కార్యాలయము ప్రతినిధి ఒకరు "వ్యాఖ్యానం ఏమీలేదు" అన్నాడు.

కొండ చిలువ నోటపడి బైటపడిన బాలిక

సింగపూర్, సెప్టెంబర్ 27

సింగపూరుకు 8 మైళ్ళ దూరములోనే పొదలనుండి నడుస్తున్న 10 సంవత్సరాల ఒక బాలిక అకస్మాత్తుగా తన కుడి కాలు మడమవరకు ఒక కొండ చిలువనోట చిక్కుకున్నట్లు గమనించింది. వెంటనే ఆపిల్ల భయముతో కేకలు వేయగా దగ్గర ఉన్న ఒక తోటమాలి పొడుగు పాటి కత్తితో వచ్చి ఆ కొండ చిలువ పిల్లను వదిలే వరకూ గాయపరిచాడు. అప్పటికే ఆ కొండచిలువ ఆ పిల్లను వడవేసి ఆపిల్ల చుట్టూ చుట్టుకొంది. తరువాత గ్రామస్తులు మరికొందరు వచ్చి ఆకొండ చిలువను దగ్గరి ఒక కొండ గుహలోకి లాగి అక్కడ హతమార్చారు. ఆబాలికను ఆసుపత్రిలో చేర్చారు.

నాసర్-ధాంప్సన్ చర్చలు రద్దు

ఏడెన్ పరిస్థితివల్ల

బ్రిటిష్‌మంత్రి ఉరుగుముఖం

కైరో, సెప్టెంబర్ 27

ప్రెసిడెంట్ నాసర్‌తో ఏడెన్ పరిస్థితి గురించి చర్చించాలని నిన్న ఇక్కడికి వచ్చిన బ్రిటిషుమంత్రి జార్జి థాంప్సన్, చర్చలకు నాసర్ నిరాకరించడమువల్ల తిరిగి వెళ్ళిపోయాడు. సూయజ్‌లో బ్రిటన్ చేసిన సాహసాన్ని నాసర్ దృఢముగా ఎదుర్కొన్న తరువాత యు. ఎ. ఆర్. బ్రిటన్‌ల మధ్య కెడిపోయిన సంబంధాలు ఇప్పుడు మరింత విషమించాయి.

నాసర్-థాంప్సన్ సమావేశము కొన్ని గంటలలో జరుగుతుండగా బ్రిటన్ ఏడెన్ రాజ్యాంగాన్ని రద్దు చేస్తూ లండన్ నుండి ప్రకటన వెలువడింది. నాసర్‌ను ఉపేక్షించాలనే యీ చర్యకు బ్రిటన్ పాల్పడిందని యు.ఎ.ఆర్. అధికారులు భావిస్తున్నారు.

థాంప్సన్‌తో నాసర్ చర్చలు జరపబోవడములేదని పెసిడెంట్ కార్యాలయమునుండి బ్రిటిషు దౌత్య కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా తెలుపబడింది.

ఆ తరువాత థాంప్సన్ ఇక్కడి నుండి బయలుదేరి ఆథేన్సుకు బయలుదేరి వెళ్ళిపోయాడు.

రేపు బొంబాయికి రాష్ట్రపతి

రాధాకృష్ణన్ రాక

న్యూఢిల్లీ, సెప్టెం 27

29వ తేదీ బుధవారం సాయంత్రం 7 గంటలకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఢిల్లీ నుండి బొంబాయికి బయలుదేరుతారు. బొంబాయిలో ఆ రాత్రి అక్టోబరు 1వ తేదీ ఉదయము 10 గంటలకు బయలుదేరుతారు. పదిహేను రోజులపాటు జరిపే ఈ పర్యటనలో రాష్ట్రపతి కొన్ని తూర్పు ఐరోపా దేశాలకు, ఇథోపియాకు వెళ్లుతారు.

యుద్ధ విరమణ శ్రేణి పర్యవేక్షణకు కేవలం పరిశీలకులు

శాంతి స్థాపక దళాన్ని అనుమతించబోమని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 27

భారత భూభాగంలో శాంతిపోషక దళాన్ని ఉంచడానికి వీలులేదని సమితి ప్రధాన కార్యదర్శికి తాము స్పష్టము చేసినట్లు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గసమావేశంలో ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి తెలిపారు.

యుద్ధ విరమణ శ్రేణిని పర్యవేక్షించడానికి సమితి పరిశీలకుల రెండవ బృందం పంపబడటంపై పార్టీ సభ్యుల నుండి వచ్చిన విమర్శలకు ప్రధాని శాస్త్రి సమాధానమిస్తూ పైవిధంగా తెలిపారు.

సమితి పంపేది కేవలం పరిశీలకులను మాత్రమేనని శాంతి స్థాపక దళాన్ని మాత్రం కాదని ఈవిషయమై సమితి ప్రధాన కార్యదర్శికి తాము తెప్పామన్నారు ప్రధాని.

శ్రీ శాస్త్రి ఈ సమావేశంలో పాకిస్తాన్ జరుపుతున్న యుద్ధ విరమణ ఉల్లంఘనల ప్రస్తావించారు. పాకిస్తాన్ [illegible] మన సైనికులు ప్రతిఘటించారని వారు వెనక్కుపోవడం తటస్థించినదని అన్నారు. జనరల్ నిమ్మో ఈ ఉల్లంఘనల గూర్చి స్థూలముగా నిప్పాకిరంగానే సమితికి నివేదించారన్నారు పలువురు సభ్యులు పాకిస్తాన్ ఇట్టి ఉల్లంఘనల జరుపకుండా నిరోధించాలన్నారు. పాకిస్తాన్ పార్ ప్రాంతాలపై బాంబుల వేయడాన్ని ప్రపంచ దృష్టికితెస్తూ ప్రభుత్వము కరవాలాన్ని వేయాలనిగూడా కోరారు.

లాంఛనప్రాయ చర్చలద్వారా నిర్ణయం

పరిస్థితిచర్చించేందుకు మళ్లీ సమావేశంకానక్కర లేదని అభిప్రాయం

న్యూయార్క్, సెప్టెంబరు 27

భద్రతాసంఘసభ్యులు భారత కాలమానం ప్రకారము నేటిరాత్రి 8 గంటలకు లాంఛనప్రాయసమావేశం ఒకటి జరిపి యుద్ధవిరమణను పాటించాల్సిందిగా భారతపాకిస్తాన్‌లకు విజ్ఞప్తిచేయడానికి సమ్మతించారు. విజ్ఞప్తి పూర్తిపాఠం రేపు పరిశీలించబడుతుంది. భద్రతాసంఘం అధ్యక్షుడో లేదా సమితి ఉన్నతకార్యదర్శియో ఆవిజ్ఞప్తిని కావిస్తారు.

భద్రతాసంఘాధ్యక్షుడు ఆర్థర్ గోల్డుబర్గుతోను, సమితి కార్యదర్శి ఊథాంటుతోను సభ్యులుసమాలోచించి వస్తుతానికి భద్రతాసంఘ సమావేశం జరిపి పరిస్థితిని చర్చించడము అక్కర లేదని తేల్చారు. ఏ విషయానికి సంబంధం పెట్టకుండా యుద్ధవిరమణను అమలుజరిపించాలని కూడా వీరు అభిలషించారు.

అనంతర చర్చలలో దేనికీ లంకె లేకుండా యుద్ధవిరమణ అనంతరము ఉభయదేశాల సేనల ఉపసంహరణను ఊథాంట్ సాధించాలని భద్రతాసంఘ సభ్యులు భావించారు.

సేనల ఉపసంహరణ ప్రస్తావన వచ్చినప్పుడెల్ల పాకిస్తాన్ తన పాయుధుల నందరినీ ముందు ఉపసంహరించి ఇకముందు అలా దొంగచాటు ప్రవేశాలకు పూనుకోబోమన్న హామీ నివ్వాలని భారత ప్రభుత్వము కోరుతున్నది. పైగా యుద్ధవిరమణ ప్రకటన తరువాత కూడా పాకిస్తాన్ దొంగచాటు దాడి దారుల ప్రవేశాలు సాగుతున్నట్లు ఇండియా ఫిర్యాదు చేసింది. పాకిస్తాన్ అసలు ఉపసంహరణకే నిరాకరించింది

సేనల ఉపసంహరణకు పాక్ నిరాకరణ

ఇండో-పాక్ యుద్ధానికి ముందున్న స్థానాలకు తన సేనల్ని ఉపసంహరించట్లాడికి పాకిస్తాను తన నిరాకరణను తెలియజేస్తూ కాశ్మీరు సమస్య పరిష్కారానికి తక్షణచర్యలు గైకొనకుంటే-ఈయుద్ధానికి మూలం కాశ్మీరు సమస్యే కాబట్టి ఇప్పటికన్నా శీఘ్రతరమైన పరిణామాలకు దారితీసే యుద్ధం సంభవించవచ్చునన్న హెచ్చరిక ప్రకారాన్ని పాకిస్తాను కార్యత ప్రతినిధి అంజదలీ సమితి ఉన్నత కార్యదర్శి ఊథాంట్‌కు నేడు అందజేశాడు. ఇండియా-పాకిస్తాని సేనల ప్రతినిధులు సంయుక్తంగా అంగీకరించనిదే సేనల ఉపసంహరణ జరుగదని ఆ లేఖలోఉంది. కాశ్మీరులో పాత యుద్ధవిరమణరేఖనే మళ్ళీ పాటించేట్లు చేసేందుకు మాత్రం ఊథాంటు తన ప్రయత్నాల్ని కేంద్రీకరిస్తున్నట్లు కనిపిస్తున్నదని అంజదలీ అన్నాడు.

ఇంతకుపూర్వం అంజదలీ అందజేసిన ఇంకొక లేఖకూడా నేడే వెల్లడించబడింది. మునుపు భారతాక్రమణలో ఉన్న స్థావాల్ని ఆక్రమించుకున్న పాక్ సేనలమీద భారత వైమానికులు దాడులు చేస్తున్నట్లు అందులో ఆరోపించబడింది. ఈదాడుల్ని సమితి పరిశీలకులు ఆపించని పక్షాన పాకిస్తాను ప్రభుత్వం తన సేనలకు ఉత్తర్వులివ్వాల్సి వస్తుందని కూడా ఆలేఖలో అంజదలీ హెచ్చరించాడు. స్థానిక విప్లవంలో పాల్గొన్నట్లు అనుమానించబడుతున్న కాశ్మీరు పౌరుల్లో భారత సేనలు భయోత్పాతం కలిగించే కార్యక్రమాలకు పూనుకుంటున్నట్లు కూడా ఆలేఖలో ఉంది.

లాహోర్ రంగంలో విపత్కర పరిణామాలు

ఊథాంటు నివేదికలో వెల్లడి

లాహోర్ రంగములో పరిస్థితి మరింత క్షీణించిందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ భద్రతా సమితికి నివేదించారు.

లాహోర్ రంగములో కాల్పుల విరమణను అమలుపరిచేస్తున్న ఐక్యరాజ్యసమితి పరిశీలకులు కర్నల్ గౌధర్ ఆ రంగములో పరిస్థితి "విపత్కరంగా" పరిణమించినట్లు చెప్పారని తెలియవచ్చింది.

భారత కాలమాన ప్రకారం నేటి ఉదయం అయిదుగంటలకు ఊథాంటు తమ రిపోర్టును భద్రతాసమితికి, దాని సభ్యులకు సమర్పించారు.

ఈ విపత్కర పరిస్థితిని చర్చించుటకు వెంటనే భద్రతా సమితి సమావేశము జరిగే సూచనలు కనుపించుటలేదు.

లాహోరుకు ఉత్తరంగా ఉన్న బజ్వాలా-రాని-బెడియాన్ కాలువ ప్రాంతములో పరిస్థితి మరింత క్షీణించినట్లు తమకందిన కొన్ని వార్తలు ఇట్టి తెలుపుచున్నదని ఊథాంట్ వెల్లడించారు.

జనరల్ నిమ్మో తాను కావించే సూచనలు అభ్యర్థనల్ని పాకిస్తాన్ [illegible]

కోసిగిన్‌కు శాస్త్రి లేఖ

మాస్కో మీదుగా స్వర్ణసింగు న్యూయార్క్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభకు భారత ప్రతినిధిగా హాజరు కావడానికి న్యూయార్కుకు వెళ్తున్న భారత విదేశాంగశాఖమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ రేపు మాస్కోకు బయలు దేరుతారు. నేడు ఆయన ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రిని కలిసి సంప్రదించారు. ప్రధాని శ్రీ శాస్త్రినుండి రష్యా ప్రధాని కోసిగిన్‌కు సర్దార్ స్వర్ణ సింగ్ ఒక సందేశ పత్రము కొంపోతున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

సర్దార్ స్వర్ణ సింగ్ 29వ తేదీ మాస్కోలో కోసిగిన్‌తో మాట్లాడుతారు. అమయనాడు బయలు దేరి సర్దార్ స్వర్ణ సింగ్ లండన్ వెళ్ళి అదే రోజు న్యూయార్కు చేరతారు. న్యూయార్కులో ఆయన వివిధ దేశాల దౌత్య ప్రతినిధులతో ఇండో పాక్ సంఘర్షణను గురించి సమాలోచించగలరని భావించబడుతున్నది.

[illegible] రోజు ప్రధాని ప్రత్యేక ప్రతినిధిగా వెళ్ళి ఐక్యఅరబ్ నాయకులతో సమావేశమై వచ్చిన శ్రీ వి. కె. [illegible] ప్రధాని శ్రీ శాస్త్రి [illegible] చర్చల విశేషాల్ని తెలిపారు.

రష్యు-భుట్టోమంతనాలు

న్యూయార్క్, సెప్టెంబరు 27

ఈ ఉదయము పాక్ విదేశాంగ మంత్రి భుట్టో అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌తో మంతనాలు జరిపారు. ఉభయులూ పాకిస్తాన్-కాశ్మీర్-ఇండియా వివాదాన్ని చర్చించారట. తమచర్చలు ప్రయోజనాత్మకంగా ఉన్నట్లు భుట్టో వ్యాఖ్యానించాడు. ఉభయదేశాలమధ్య ప్రత్యేకమైన అవగాహన ప్రకారము ఈ సమస్యలో వ్యవహరించేది లేదని అమెరికా ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

అయూబ్ అమెరికా యాత్రి

అనువైన సమయములో పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వచ్చి అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ను కలువదలస్తున్నట్లు భుట్టో ఈ సందర్భముగా రస్క్ ప్రభుత్వానికి తెలిపాడు. అయితే అయూబ్ ఎప్పుడువచ్చేదీ అతడు స్పష్టపరచలేదు.

పాకిస్తాన్‌కు ఆయుధాలసప్లయి?

చైనాతో పాకిస్తాన్ స్నేహం కార్యతమైనది కాకపోవచ్చునే భావనతో ఇన్నాళ్లస్నేహం దృష్ట్యా అమెరికా తిరిగి పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేయదలుస్తున్నట్లు చైనా భయం భారతదేశానికి ఏమీ ఉండదు భావనతో ఇండియాకు ఆయుధాల విషయం తేల్చనట్లు వాషింగ్టన్ పోస్టు నేడు వ్రాసింది. ఒకవేళ ఆయుధాలసప్లయి ప్రారంభమైతే పశ్చిమ కనిపించకుండా ఆయుధాల్లో ఉపదేశాలకూ ప్రారంభం కావచ్చు ఏమైనా యుద్ధవిరమణ స్థిరపడే నిర్ణయాలు జరుగకపోవచ్చునని వార్తను అమెరికా ప్రతినిధి వివరించ నిరాకరించారు.

భారతదేశంలోస్వీడెన్ రా[illegible]

న్యూఢిల్లీ, సెప్టెంబ[illegible]

భారతదేశములో స్వీడ[illegible] రాయబారిగా నియమించ[illegible] గవర్ హెక్టర్ [illegible] తమ అధికారాన్ని [illegible] సమర్పించారు.

[illegible]బాద్

[illegible]రాబాద్

సేనానులు నిరాక[illegible]

సేనానులు వి[illegible] ఊథాంటుకు తెలిపినట్లు నివేదికలో ప్రస్తావించారు. పాకిస్తాన్ ఉపసంహరణలు [illegible] మైన లంకెలు అం[illegible] సతంచోక్ [illegible] స్తానీయులు [illegible]

(చివరిపేజీ [illegible])

ఫజిల్కావద్ద మన సేనలకు తాఖీదులు

పాకిస్తాన్ యుద్ధవిరమణ ఉల్లంఘననుగట్టిగా నిరోధం

కొత్తఢిల్లీ, సెప్టెం 27

సులాయ్‌మంకి ఉత్తరంగావున్న ఫజిల్కామీద పాకిస్తాని సైన్యాలు దాడిచేసినతర్వాత, భారతసైన్యానికి చెందిన ఇద్దరు అధికారులు, నలుగురు నాన్‌కమిషన్డు ఆఫీసర్లు, 65 మంది జవాన్లు కనుపించటంలేదని అధికార వర్గాలవారా తెలియవస్తున్నది.

ఫజిల్కా పోరాటములో 59 మంది పాకిస్తానీ సైనికులు నిహతులయ్యారనీ ఒక సైనికాధికారి మరో 3. సి. ఓ. తో సహా 11 మంది భారత సైనికులు చనిపోయారనీ ఈరాత్రి భారత ప్రభుత్వము అధికారరీత్యా తెలిపింది. కనిపించడము లేదని ఉదయము తెలుపబడిన వారిలో 10 మంది తిరిగి వచ్చారు. 90 మంది భారత సైనికులు మరణించారని పాకిస్తాన్ చేస్తున్న ప్రచారము అసత్యమని తెలుపబడింది.

సెప్టెంబరు 24వ తేదీన పాకిస్తాన్ సైన్యాలు ఆక్రమంగా చొచ్చుకురాసాగాయి. వీరిని రావద్దని చెప్పుమని ఒకకంపెనీ ప్రమాణంలో సైనికులను భారతీయ సైనికాధికారులుపంపారు. కెటాలియన్ సంఖ్యలో (సుమారు 1,100 మంది) వున్న పాకిస్తానీ సైనికులు మనసైనికులమీద దాడిచేశారు. ఇందువల్ల మనకు జరిగిన నష్టమెంతో ఇంకా తెలియలేదు.

ఈసంఘర్షణలో మనసైనికులు 90 మంది వరకూ చనిపోయినట్లు విదేశవార్తాసంస్థలు ప్రకటించినట్లు అధికార ప్రతినిధి వివరించారు.

యుద్ధంలో తాము అనుభవించిన నష్టానికి ప్రతీకారం జరుపాలన్న భావముతో పాకిస్తానీయులు వ్యవహరిస్తున్నట్లు, అందుకనుగుణంగా పటుస్థాయిలో కాల్పుల విరమణను ఉల్లంఘిస్తున్నట్లు భారత అధికార ప్రతినిధి వివరించారు. ఈ ఉల్లంఘనలన్నిటిలోనికి ఫజిల్కా సంఘటన పెద్దదని వీరన్నారు. ఈ విషయాన్ని మన ప్రభుత్వము నేడే ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఫిర్యాదుచేసింది.

భారతప్రభుత్వం ఎంతో ఓర్పును ప్రదర్శిస్తూ, తిరిగి యుద్ధం ప్రజలిస్తకుండా చూస్తున్నది. కాల్పుల విరమణతర్వాత, దానిని అతిక్రమించి మనసైన్యాల అధీనంలోని భూభాగములో శత్రువు అక్రమించిన ప్రాంతాన్ని ఖాళీచేయించమని మన సైన్యాలకు కాశీదులిచ్చారు.

రక్షణశాఖకు విశాఖజిల్లాపరిషత్ నాట్ విమానవిరాళం

విశాఖపట్నం, సెప్టెంబరు 27

దేశ రక్షణకుగాను భారత రక్షణ శాఖకు ఒక నాట్ విమానాన్ని విరాళముగా ఇవ్వడానికి విశాఖజిల్లా పరిషత్తు నేటి సమావేశములో నిర్ణయించింది. పరిషత్తు నాట్ విమానాన్ని కయ్యేందుకుగాను విరాళాలుగా సేకరించి రక్షణశాఖకు పంపిదానితో కొనే విమానానికి "విశాఖ" అని పేరు పెట్టాలని కూడా నిర్ణయించబడింది.

పరమవీర చక్రగ్రహీత కుటుంబానికి రు. 5 వేలు

శ్రీనగర్, సెప్టెం 27

కసూర్ రంగంలో రెండు పాకిస్తానీ టాంకుల ధ్వంసంచేసి మూడవటాంకుకు నష్టం కల్పించిన క్వార్టర్ మాస్టర్ హవల్దార్ అబ్దుల్ హమీద్ పరమవీర చక్రగ్రహీత కుటుంబానికి రు 5 వేల గ్రాంటును కాశ్మీర్ ప్రభుత్వం ప్రకటించింది.

8 వ సంయుక్త వారం

యుద్ధతంత్రాన్ని ప్రబోధించే మహత్తర పౌరాణిక గాథా చిత్రం.

ఎ. జి. ఫిల్మ్స్:

మహాభారత్

(ఈస్ట్‌మన్ కలర్)

తా: బిడిప్ కుమార్, విశ్వజిత్, చారాసింగ్, అభిశట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, జీవన్.

దర్శకత్వం:

బాబూభాయ్ మిస్త్రీ

సంగీతం:

చిత్రగుప్త

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-15

రీగల్ - బోరంగాబాద్

విజయా రిలీజ్

12 వ సంయుక్త వారం

ప్రముఖ నటవర్గంతో, అత్యుత్తమ సన్నివేశాలు మనోహరమైన నృత్యాలతో నిండిన చిత్రం.

ఎస్. ముఖర్జీస్:

"లీడర్"

టెక్నికలర్, ఫిల్మాలయస్కోప్

తా: దిలీప్ కుమార్, వైజయంతిమాల

దర్శకత్వం: రామ్‌కుమార్

సంగీతం: నౌషాద్

నౌరంగ్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00 9-15.

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

6వ సంయుక్త వారం

గోకుల్ ఆర్ట్ థియేటర్స్:

విశాల హృదయాలు

(తెలుగు)

67 డాక్ట్ మారావు, కృష్ణ ... ముది, నాగయ్య, ... ఆలపాటి గిరిజ, నాగ ... నూతనతట ... వెస్టరన్ రై ... లో భూసావల్ ... లాస్‌పూర్ ... దాబాద్ ... సంగీతం: ... రాజు

... 5/6 దాబాద్ ... 5/66 9-15

... -15 ... పరుస్ రిలీజ్

చాంద్ర విశ్వావసు సం॥ ఆశ్వయుజ శుద్ధ చవితి
రా 2-11 స్వాతి ఉ 7-50
పవ 1-30 మొ: 3-7 వరకు
[శాలివాహనశకము: 6-7-1887]
28-9-1965 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 సెప్టెంబరు 1965 మంగళవారం

భుట్టో బెదరింపులు

—o—

చావుతప్పి కన్నులు లొట్టలు పోయి, శృంగభంగము జరిగిన తరువాత గూడా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్‌ఫికర్ అలీ భుట్టో తన బెదరింపు ధోరణిని మానుకోనలేదు. ఐక్యరాజ్య సమితి కేంద్ర స్థానములో ఫ్రాన్సుకు చెందిన ఒక పత్రికా సంస్థ ప్రతినిధితో మాట్లాడుచు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్‌ఫికర్ అలీ భుట్టో ప్రకటించిన కొన్ని అభిప్రాయాలు పత్రికలలో ప్రకటితమైనవి; భద్రతా సమితి తాను చేసిన తీర్మానాలను సత్వరముగా పాకిస్తాన్‌కు అనుకూలముగా అమలు పరచవలసి యున్నదని, పాకిస్తాన్‌కు అనుకూలముగా, పాకిస్తాన్ కోరికలు తీరునట్లుగా తన తీర్మానాలను భద్రతా సమితి అమలు పరచకపోయినచో పాకిస్తాన్ ఐక్యరాజ్య సమితి నుండి బయటికి రాగలదని ఫ్రెంచి పత్రికా ప్రతినిధితో మాట్లాడుచు భుట్టో బెదిరించినాడు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి నుండి వినవచ్చుచున్న యీ బెదరింపులు క్రొత్తవి కావు. భారత సైనిక వీరుల చేతిలో చావుదెబ్బ తిన్న నాటినుండి పాకిస్తాన్ విదేశాంగ మంత్రికి ఉన్మాదము హెచ్చిపోయినది; యీ ఉన్మాదముతోనే భుట్టో రోజుకొకసారి బెదరింపులను ప్రకటించుచున్నాడు.

భద్రతాసమితి చేసిన యుద్ధ విరమణ తీర్మానానికి ఆమోదమును ప్రకటించుట కొరకు ని భద్రతా సమితి ప్రత్యేక సమావేశములో చేసిన ఉపన్యాసములో గూడా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో బెదరింపులనే కురిపించినాడు. ఐక్యరాజ్య సమితి కాశ్మీరును పాకిస్తాన్‌కు ధారాదత్తము చేయవలెనని, లేకపోయినచో రానున్న జనవరి ఒకటవ తేదీ నాటికి పాకిస్తాన్ ఐక్యరాజ్య సమితి నుండి వైదొలగగలదని భుట్టో బెదరించినాడు. భుట్టో అంతటితో ఊరుకోలేదు; భద్రతా సమితిలోనే మాట్లాడుచు కాశ్మీరు కొరకు పాకిస్తాన్ భారతదేశముతో వేయి సంవత్సరాలయినా యుద్ధము చేయగలదని ఉన్మత్త ప్రేలాపాలతో తన ఉపన్యాసాన్ని నింపివేసినాడు. బెదరింపులు, యుద్ధోన్మాదము, దురహంకారము తప్ప భుట్టో మాటలలో మరేదియును కనుపించుట లేదు.

మొన్న ఢిల్లీలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుచు మన ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి ఉద్ఘాటించినట్లు అగ్రరాజ్యాలు పాకిస్తాన్ పాలకుల బెదరింపులకు లొంగిపోవచ్చును; కాని భారతదేశము మాత్రము పాకిస్తాన్ పాలకుల బెదరింపులకు భయపడదు. వేయి సంవత్సరాలవరకు యుద్ధము చేయగలమని భుట్టో బెదరించడము యిది రెండవసారి; మొదటిసారి బెదరించినతరువాత వేయి నిమిషాలకే పాకిస్తాన్ సైనిక వ్యూహము, బలము కుప్పకూలిపోయినవి. ఇక ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్‌వంటి యుద్ధోన్మాద దేశాలు లేనప్పటికిని నష్టము వాటిల్లదు. ఈ విషయాన్ని యింతకుముందే శ్రీ చాగ్లా స్పష్టము చేసినారు. మొన్న రేడియోలో మాట్లాడుచు శ్రీమతి ఇందిరాగాంధీ వివరించినట్లు దురాక్రమణ తత్వముపట్ల మెత్తని వైఖరిని అవలంబించినంత మాత్రాన శాంతి లభ్యము కాదు. పాకిస్తాన్ దురాక్రమణ తత్వాన్ని, యుద్ధోన్మాదాన్ని మన దేశము గట్టిగా యెదుర్కొనక తప్పదు.

కుటుంబ జీవితాన్ని గూర్చి బోధన

పాఠ్యాంశాలలో చేర్చాలని ఆర్థిక మంత్రి అభిప్రాయం.

హైదరాబాదు, సెప్టెం 27

కుటుంబ జీవిత సంస్థ చైర్మన్ రాష్ట్ర డా॥ యం. చెన్నారెడ్డి ప్రస్తుత పరిస్థితులలో విశ్వవిద్యాలయములు విద్యాశాఖ వారు వారి పాఠ్యావళులలో కూడా కుటుంబ నియంత్రణను గూర్చి కుటుంబ జీవితమును గూర్చి కొన్ని పాఠములను చేర్చవలసిన అవసరమున్నదని ఇచ్చట వెల్లడిచేశారు.

రెండు దినములపాటు జరుపనిశ్చయించబడ్డ కుటుంబ సంక్షేమ సమ్మేళనమునకు ప్రారంభోత్సవము జరుపుతూ ప్రతి వ్యక్తి వారి జీవితములోని ఆర్థిక రాజకీయ సమస్యలతో సతమతమౌతారు. కుటుంబము దాని భవిష్యత్తును గూర్చి ఆలోచించుటకు తగుమర్యాదలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితి చాల ప్రమాదకరమని, దీనిని అరికట్టవలెనని ఈ విషయములో కుటుంబ జీవిత సంస్థ వారు పౌరులకు తగు సేవ చేయవలెనని ఉద్బోధించారు.

సంఘ సంక్షేమ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి కుటుంబ సంక్షేమ శిక్షణ పొంది ఉత్తీర్ణులైన వారికి పారితోషికములు పంచిపెడుతూ తన అధ్యక్షోపన్యాసములో ప్రతివ్యక్తి తన కుటుంబ సంతోషమునకై తగు శ్రద్ధవహించవలెనని, దేశములోని కుటుంబములు సంతోషముగా ఉన్నప్పుడే దేశము కూడా సంతోషముగా ఉండగలదని వక్కాణించారు.

ఈ సందర్భములో ఈ సంస్థ వారు వారివద్ద శిక్షణపొందు వారికి వారి భార్యలను, తల్లులను సోదరీమణులను పరిధముగా చూచుకొందురో అట్లే ప్రతిస్త్రీని చూచునట్లు తగు శిక్షణ నియవలెనని ఉద్బోధించారు. అట్లు ప్రతివ్యక్తి నడుచుకొనిన సంఘములో అవినీతి, అనాథ స్త్రీలుండుటకు అవకాశము ఉండదని కూడా ఆమె వ్యక్తపరిచారు.

కుటుంబ నియంత్రణ సంఘపు అధ్యక్షురాలు శ్రీమతి రాఘవమ్మ ప్రభ్మానందరెడ్డి హాజరుకాలేక పోయినందున ఆమె తరపున సంఘపు గౌరవ కార్యదర్శిని శ్రీమతి పేమలతాగుప్త ప్రేక్షకులను ఆహ్వానిస్తూ సంస్థ చరిత్రను, ఉద్దేశ్యములను క్లుప్తముగా నివేదించి ఈ సంస్థలో ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖలకు సంబంధించిన వారు 40మంది శిక్షణపొంది, అందులో 35 మంది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని వెల్లడి చేశారు.

కుటుంబ జీవిత సంస్థ డైరెక్టర్ ఇన్‌ఛార్జి హసన్ అజ్గరి ప్రస్తుత ప్రపంచములో కుటుంబ జీవితమునకే ఒక సవాల్ ఏర్పడిందని, ఇట్టి పరిస్థితులు మన దేశములో కూడా ఏర్పడకుండునట్లు మనము గట్టిగా నిరోధించవలెనని ఉద్బోధించారు.

గౌరవ సంయుక్త కార్యదర్శిని శ్రీమతి సి. సరస్వతి వందన సమర్పణ చేశారు.

....—

సరిహద్దు ప్రాంత ప్రజలకు ఆయుధాలు ఇవ్వాలని పంజాబు నిర్ణయం

పాటియాలా, సెప్టెం 27

సరిహద్దు ప్రాంతాలలో నివసించే ప్రజలకు ఆయుధాలివ్వాలని పంజాబు ప్రభుత్వం నిశ్చయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఆర్. పి. గార్గ్ నిన్న జరిగిన ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

దురాక్రమణను నిరోధించుటకు వీలుగా, వెనుకటి సరిహద్దు రాష్ట్రంవలె పంజాబును తయారు చేస్తామని వీరు అన్నారు.

రానున్న రేషనింగు

హైదరాబాదు, సెప్టెం 27

రాష్ట్రములోని దాదాపు ఏడవవంతు జనాభా 1966 సంవత్సరము జనవరి 1వ తేదీనుండిగాని, అంతకు ముందునుండేగాని రేషనింగువిధానంలోనికి తేబడుతారని ప్రభుత్వము, రేషనింగుకుగాను ఒక డైరెక్టరును వెంటనే నియమించ ఉద్దేశిస్తున్నట్లు నమ్మకముగా తెలియవచ్చింది.

రేషనింగు అమలులో పెట్టుటకు పూర్వమే ప్రభుత్వము తమవద్ద తగినంత ధాన్యపునిల్వలను సమకూర్చుకోవలెను. కాని క్రొత్త ధాన్యపువంట నవంబరుఆఖరుకుగాని అందదు. ప్రభుత్వమునకు అప్పటికిగాని ధాన్య సేకరణ కదరదు.

1962 జనాభాలెక్కల ప్రకారము ఆంధ్రనగరములలోని 18.47 లక్షల జనాభాకేకాక, రాష్ట్రములోని మరి 25 నగరములకు, లక్షకంటే మించిన జనాభాగల పారిశ్రామిక ప్రదేశములకు రేషనింగు అన్వయించును ఈ ప్రదేశములన్నిటిలోని మొత్తము జనాభా 87 లక్షలు.

ఈ నగరములన్నింటిలో 1966 సంవత్సరము జనవరినుండి రాష్ట్రప్రభుత్వము రేషనింగు అమలులో పెట్టదలచుకొన్నదనూ కేంద్రప్రభుత్వపు సూచనపై అంతకంటె ముందుగా అమలులో పెట్టవలసిన అవసరంఏర్పడవచ్చునని అధికారవర్గాలకు తెలియవచ్చింది.

కాని దాదాపు 50 లక్షల జనాభాను లెక్కించి వారికి బియ్యము, గోధుమలు, చక్కెర సప్లయి చేయగలంతటి గురుతర కార్యమును 1966 సంవత్సరం జనవరికంటే ముందుగా అమలులోనికి తేగలుగుట సందేహాస్పదమని తోచుచున్నది.

ప్రస్తుతము పంటనగరములలో ఇప్పటికే రేషనింగు లాంఛన ప్రాయముగా అమలులోఉన్నది. రేషనింగు పొదుపులద్వారా ఇతర డిపోలద్వారా దాదాపు 12000 టన్నుల ఆహార ధాన్యములు, 8వేల టన్నుల గోధుమలు రేషనింగురీత్యా పంటనగరములలో పంపిణీ చేయబడుచున్నది. 1962 కంటే ఇప్పటికి జనాభా పెరిగివుంటుంది. కాన ఇప్పటి[illegible] లకు దాదాపు [illegible] పదార్థాలు కావలసివచ్చునని అంచనా వేయబడ్డది.

ప్రభుత్వముపారివద్ద నగరములో పంపిణీకి రాలోపు రెండు నెలలకు చాలినంత ఆహారధాన్యాలున్నాయి. దినెంబరు నెలాఖరువరకు చాలినంత ఆహార ధాన్యాలను వరంగల్, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు కృష్ణా జిల్లాలనుండి పనుకూర్చుటకు తగు చర్యలు తీసికొంటున్నాయి. ఇతర జిల్లాలలోకూడా అదనపు నిల్వలున్నవాటిని ప్రభుత్వసాధీనము చేసికొనుటకు తగు ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

రేషనింగును అమలులోకితెచ్చుటకు ప్రభుత్వమంగా ప్లాను మరో చాలు మొదలగు ప్రథమ కార్యక్రమములు జరుపు దృష్ట్యా సివిల్ సప్లయిల శాఖలో రేషనింగు కార్యక్రమానికి ఒక ప్రత్యేకశాఖ ఏర్పాటుచేయబడును.

ఢిల్లీలోజరిగిన గ్రౌరెల ప్రదర్శనానికి చైనా నిరసన

తగిన ప్రతిఫలం ముట్టెబెపుతామని బెదిరింపు

పీకింగ్, సెప్టెం 27

ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయముండు గత శుక్రవారం వాడు జరిగిన గ్రౌరెల ప్రదర్శనానికి చైనాప్రభుత్వం భారతప్రభుత్వానికి తననిరసనను తెలిపింది.

ఈప్రదర్శనం భారతప్రభుత్వము జరిపించిందని చైనాపంపిన నిరసన పత్రంలో ఆరోపించింది. భారతీయుల సైనిక కవ్వింపుచర్యలు, పీకనాలిధానము చైనా సార్వభౌమాధికారానికి సరిహద్దులరక్షణకు భంగకరమని, ఇట్టి తగిన ప్రతిఫలాన్ని ముట్టెబెతుతామని, చైనా ఆపత్రంలో బెదిరించింది.

....—

సదాశివపేట మునిసిపలు జిల్లాపరిషత్తు సిబ్బంది యూనియన్ ఎన్నికలు

హైదరాబాదు, సెప్టెం 27

మునిసిపల్ జిల్లా పరిషత్తు సిబ్బంది యూనియను సదాశివపేట ప్రాంతివారు వారి పరిధిలో సమావేశంలో గత బుధవారం నాడు శ్రీ యన్. దుర్గయ్యను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు.

ఎన్నుకొనబడ్డ మిగతా కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు కాలయ్య ఉపాధ్యక్షుడు, మహమ్మదుఅజీముద్దీన్ కార్యదర్శి, మహమ్మదు సదాత్ సంయుక్త కార్యదర్శి, యం. మల్లికార్జున కోశాధికారి, యన్. వీరయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి.

యుద్ధ సందర్భంలో నిర్బంధింపబడిన వారు

మత ప్రాతిపదికపై జరుగలేదని హోం మంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 27

శ్రీ భూపేశ్‌గుప్తా, శ్రీ ఎస్.ఎస్. మరిస్వామి నిన్న రాజ్యసభలో ఇండియా-పాకిస్తాన్‌లకు ఇటీవల జరిగిన సంఘర్షణల సందర్భమున నిర్బంధింపబడిన వారు జాతిమతముల ఆధారముపై నిర్బంధింపబడినారాయని ప్రశ్నించగా అలా జరుగలేదని, ఇతర జాతి మతములకు చెందిన వారి పేరులను కూడా నిర్బంధించామని హోంశాఖా మంత్రి శ్రీ నందా జవాబిచ్చారు.

పాకిస్తాన్ నుండి వీసాలుపొంది ఇండియాకు వచ్చిన పాకిస్తానీయు లందరినీ వదలిపెట్టదలిచారామని ప్రశ్నించగా ఎవరయితే సందేహంపడినారో అట్టి వారే నిర్బంధింపబడినారని శ్రీ హథీ జవాబిచ్చారు. ఢిల్లీలో 70 మంది పాకిస్తానీయులను పంజాబులోనికి చొచ్చుకొనివచ్చిన కొందరు పాకిస్తానీయులను మాత్రము నిర్బంధంలో ఉంచామని ఆయన అన్నారు.

అల్పసంఖ్యాకులవద్దనుండి పాకిస్తాన్‌లో బంధువులున్నారన్న నెపముపై కొందరిని నిర్బంధించారని ఫిర్యాదులు వచ్చాయని శ్రీ గుప్తా చెప్పగా అట్టి వారిపేర్ల వివరములేవని, నిర్బంధింపబడ్డ వారు సకారణములతోనే నిర్బంధింపబడినారని శ్రీ నందా జవాబిచ్చారు.

ఇండోనీషియా జాతీయనాయకుడు కైనా కమ్యూనిస్టుపార్టీ వారు అతివాద కమ్యూనిస్టువారిని పాకిస్తాన్ ప్యారాట్రూపర్స్‌తో సహకరించుమని ప్రోత్సహిస్తున్నారని ఈ విషయమై తగు చర్యలు తీసికొంటున్నాయని శ్రీ నందా జవాబిచ్చారు.

ప్రొఫెసర్ సత్యవ్రత దంశాల్కర్ అడిగిన ప్రశ్నకు హోం శాఖా స్టేట్ మంత్రి శ్రీ హథీ మధ్యప్రదేశ్‌లో రహస్యముగా 2 వేలమంది పాకిస్తానీయులు దాగి ఉన్నారన్న విషయము నిజమేనని వక్కాణించారు.

ఇతర రాష్ట్రములలో ఎంతమంది [illegible] యులు ఇలా రహస్యముగా [illegible] న్నారన్న విషయం వారివద్ద నుండి తెలియలేదని ఆయన అన్నారు.

ప్రొఫెసర్ సిద్ధాంశా లంశార్ ప్రశ్నకు జవాబిస్తూ మనదేశములోనికి చొచ్చుకొని వచ్చిన పాకిస్తానీయులను నాశనము చేయడమో లేక వారి దేశమునకు తరిమివేయడమో జరుగ వలెనని శ్రీ హథీ జవాబిచ్చారు. ఇదివరకే ప్యారాట్రూపులలో దిగిన పాకిస్తానీయుల విషయమై రహస్యముగా మన దేశములో నివసించువారి విషయమై వారిని పరివేయుటకు ప్రభుత్వము గట్టిచర్య తీసికొనుచున్నదని కూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్ వారు ఇటీవల ఢిల్లీలో పదలిన ప్యారాట్రూపర్‌ల నెవరినైనా పట్టుకున్నారా అని శ్రీ జాక్‌హాయ్ ప్రశ్నించగా కొందరినిపట్టి నిర్బంధములో పెట్టామని శ్రీ హథీ జవాబు ఇచ్చారు.

....—

రక్షణోత్పత్తుల పెంపుదలపై అగ్రనాయకుల చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెం 27

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని గంటసేపు చర్చలు జరిపారు.

నిన్ననే కాంగ్రెసు కార్యవర్గము సమావేశమయి చర్చలు జరిపింది. ఈ చర్చల దృష్ట్యా, రక్షణోత్పత్తుల, ఆహారోత్పత్తుల, పెంపుదలనుగూర్చి వీరు ఉభయులు చర్చ జరిపిఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

వీరు ఉభయులూ, చర్చలు జరుపుతున్నప్పుడు పశ్చిమ బెంగాలు కాంగ్రెసు నాయకులు శ్రీ అతుల్య ఘోష్ కూడా కొంచెంసేపు ఉన్నారు

ఇదేరాత్రి, ఆహారమంత్రి శ్రీసుబ్రహ్మణ్యంకూడా భారత ప్రధానిని కలుసుకొన్నారు.

....—

పంచాయత్ పాఠశాలల ఉపాధ్యాయులకు సెప్టెంబరు నెలజీతాల చెల్లింపు

హైదరాబాద్, సెప్టెం 27

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ వారివిజ్ఞాపనపై పంచాయతీశాఖ వారి ఆధ్వర్యాన జరుపబడు పాఠశాలలలోని ఉపాధ్యాయుల సెప్టెంబరునెల జీతాలు సెప్టెంబరు నెల 30 తేదీననే చెల్లించ వలెనని పంచాయతీశాఖ వారు ఉత్తరువులు పంపారు. దసరా సెలవులు అక్టోబరు 2 వ తేదీనుండి ప్రారంభమగును కాబట్టి ఈ నదుపాయము చేయబడింది.

నగరాభివృద్ధి పనులకు స్థాయీ సంఘం ఆమోదం

వరద బాధితులకు సహాయము

హైదరాబాదు, సెప్టెం 27

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం శ్రీ జగ్‌జీవన్ ప్రసాదు జైస్వాల్ అధ్యక్షతన సమావేశమయి అనేక నగరాభివృద్ధి కార్యక్రమములను ఆమోదించినది.

చోటాబజార్ నుండి ఫతేదర్వాజాకు ఒక సిమెంటురోడ్డు 20 వేల రూపాయలు వెచ్చించి నిర్మించుటకు పెండర్లను ఆమోదించారు.

దేవిడీ ఆలం ఆలీఖాన్ నుండి చార్ మహల్ లోని నాగా గులాబ్‌సింగు వరకు 15వేల రూపాయల వెచ్చించి ఒక సిమెంట్‌రోడ్డు నిర్మించుటకు ఆమోదించారు.

ఇదివరకే రహీంపురా సి. బి. క్వార్టర్లవద్ద 70,500 రూపాయలు వెచ్చించి మూడు సిమెంట్ రోడ్లునిర్మించుటకును శంకర్ గంజివద్ద 10 వేల రూపాయలు వెచ్చించి ఒక సిమెంటు రోడ్డు. ముషీరాబాద్ పండి మిల్లుల వద్ద, మంగల్‌ఘాట్ బీర్‌బన్ బాగు వద్ద వరుసగ 6500 రూపాయలు 7800 రూపాయలు వెచ్చించి మరి రెండురోడ్లు వేయుటకు మంజూరు చేశారు.

బషీర్‌బాగునుండి హైదర్‌గూడాకు వర్షపునీటిని తీసికొని పోవుటాల్కను 19,800 వెచ్చించి నిర్మించుటను ఆమోదించారు.

మలక్‌పూర్ నుండి అక్బరుపురగర్‌కు 18 అడుగుల వెడల్పుగల రోడ్డును 28 వేల రూపాయల వెచ్చించి నిర్మించవలయునను కమిషనర్ సిఫార్సును ఆమోదించారు.

బేగంపేట సహకార గృహనిర్మాణ సంఘం వారికి 10 వేల రూపాయలువెచ్చించి ఒక ఫ్లష్‌టాట్ పాయిఖానాను, ఒక సెప్టిక్ ట్యాంకును నిర్మించుటకు వచ్చిన వెడదును ఆమోదించారు.

వరద బాధితులకు సహాయము

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సహాయక సంఘమువారు ఇటీవల నగరములలో ఇటీవల రెండు దినములుగా కుంభవృష్టి కురిసి వర్షబాధితులయినవారికి కంబళు కొంత ద్రవ్యము పంచిపెట్టుటకు నిర్ణయించారు.

మేయర్ శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి, డిప్యూటీ మేయరు, స్థాయీ సంఘపు చైర్మన్ కాంగ్రెసు పార్టి నాయకుడు ఇంకా ఇతర ప్రముఖులు ఈ చర్చలో పాల్గొన్నారు.

సహాయసంఘమువారు ఈనెల 27 తేదీనుండి వరదలకు గురియైన ప్రదేశములకు వెళ్ళి అచ్చటి వరద బాధితులకు కంబళ్లు డబ్బు పంచిపెట్టవలెనని నిర్ణయించారు.

వరదబాధితులకు సహాయనిమిత్తం మునిసిపల్ కార్పొరేషన్ వారు 25 వేల రూపాయలు కేటాయించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మేయర్, కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్, కార్పొరేషన్ సభ్యులు, కొందరు శాసనసభ్యులు ఈనెల 19,20 తేదీలలో వరద పీడిత ప్రదేశములగుకృష్ణనగర్ కాలనీ, (అంబర్‌పేట) లోయిగూడా (మల్లాపల్లి) తదితర ప్రదేశములను సందర్శించారు.

ముఖ్యమంత్రి కృష్ణనగర్ కాలనీని సందర్శించినప్పుడు అచ్చట పడిపోయిన ఇండ్లను చూచి అచ్చటికి నీరుఎట్లు పొంగి వచ్చిందని, ఆనీరు ఎచ్చటనుండి వచ్చింది విచారించారు.

వరదబాధితుల గుడిసెలుండు ప్రదేశములు, అగుడిసెలు ఎవరివని, వీరిలో ఎందరు గుడిసెలకు కిరాయిలిస్తున్నారని, ఎందరు గుడిసెలకు యజమానులన్న సమాచారమును ప్రోగుచేయవలెనని మునిసిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. తదుపరి ఒక ముదుసలిస్త్రీకి ఒక కంబళిని బహూకరించారు.

కార్పొరేషన్ సహాయసంఘము వారు ఎవరిపట్టలైతే వెల్లువలో కొట్టుకపోయ్యాయో అట్టి ముదుసలిస్త్రీలకు కంబళ్ళు పంచిపెట్ట నిశ్చయించారు.

